# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


స్థానిక భాషలను మింగేసిన హిందీ



ఉత్తర భారతంలో 25 భాషలు అంతర్ధానం

తమిళనాడు సీఎం స్టాలిన్ › 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శుక్రవారం FRIDAY 28.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 264 ‖ వెల (Price) రూ.6.50


ఫాల్గుణ మాసం ప్రారంభం


శుక్రవారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 6-22. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి రాత్రి 3-16 వరకు. నక్షత్రం: శతభిషం పగలు 1-40 వరకు. వర్జ్యం: రాత్రి 7-27 నుంచి రాత్రి 8-54 వరకు. రాహుకాలం: ఉదయం 11-00 నుంచి పగలు 12-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-57 నుంచి ఉదయం 9-44 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: ఉదయం 7-05 నుంచి ఉదయం 8-32 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనుగొనేందుకు నిన్నటిదాకా తటపటాయించిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. బీఆర్ఎస్ ప్రతినిధుల బృందంతో గురువారం ఘటనా స్థలం వద్దకు వెళ్లిన హరీశ్‌రావు, ఆరు రోజులుగా ఎందుకు సరైన చర్యలు చేపట్టలేదని నిలదీయడం, సొరంగం వద్ద బృందాలను కలిసి రెస్క్యూ ఆపరేషన్ ఎందుకు డీలా అవుతున్నదని, కన్వేయర్ బెల్టు రిపేరు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించడంతో నీళ్లు నమలడం అధికారులవంతైంది. ఇప్పటికే సర్కారు నిర్లక్ష్యంపై విమర్శలు రావడం, బీఆర్ఎస్ తీవ్ర ఒత్తిడి తేవడంతో ఆరు రోజులకు అసలైన రెస్క్యూ ఆపరేషన్ మొదలైంది. సహాయ బృందాలకు స్వయం నిర్ణయాధికారం తీసుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించడంతో ఆపరేషన్ వేగవంతమైంది. మట్టి దిబ్బల కింద ఇరుక్కుపోయిన టీబీఎం మిషన్‌ను కట్ చేస్తూ సొరంగంలో పేరుకుపోయిన బురదను లోకో ట్రైన్‌లో బయటకి తరలిస్తూ బృందాలు ముందుకు పోతున్నాయి. ప్రమాదం జరిగి ఇన్ని రోజులు గడిచినా తమ వాళ్లను బయటకు తీసుకురాకపోవడంతో ఆవేదనతో కూలీలు స్వరాష్ట్రాలకు తరలిపోవడం కనిపించింది.





ప్రమాదం జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గురువారం పరిశీలిస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు.. టన్నెల్‌లో ఇరుక్కుపోయిన టీబీఎం మిషన్‌ను కట్ చేస్తున్న రెస్క్యూ బృందం

# బీఆర్ఎస్ ఒత్తిడి.. సర్కారు తడబడి

## 6 రోజులకు మొదలైన ఆపరేషన్

- బీఆర్ఎస్ నేతల పర్యటనతో తగిలిన సెగ
- కాలయాపన వదిలి.. కదిలిన ప్రభుత్వం
- ఎట్టకేలకు సహాయ చర్యలు వేగవంతం
- రెస్క్యూ బృందాలకే పూర్తి నిర్ణయాధికారం
- టీబీఎం మిషన్ కటింగ్ పనుల్లో టీములు
- బురదను బయటకు తీస్తూ ముందుకు..
- భారీ పంపులతో టన్నెల్‌లో నీటి తోడివేత
- ఆవేదనతో సొంత రాష్ట్రానికి కార్మికులు!

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఆరు రోజుల తర్వాత అసలు రెస్క్యూ ఆపరేషన్ మొదలైంది. సొరంగంలో యుద్ధప్రాతిపదికన చర్యలు కొనసాగుతున్నాయి. టీబీఎం యంత్ర పరికరాలను కట్ చేస్తూ, బురదను తొలగిస్తూ సహాయక బృందాలు ముందుకు సాగుతున్నాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు రాకతో సర్కారులో కదలిక వచ్చింది. ఏకంగా సహాయక బృందాలకు స్వయం నిర్ణయాధికారం తీసుకునే స్వేచ్ఛను కల్పించింది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనపై ఇంతకాలం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. హరీశ్‌రావు ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించిన అనంతరం రెస్క్యూ ఆపరేషన్ వేగంగా సాగుతున్నది. దీంతో ఆరో రోజైన గురువారం చకచకా సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలో చిక్కుకున్న టీబీఎం మిషన్ పరికరాలను రైల్వే శాఖకు చెందిన భారీ ప్లాస్మా కట్టర్లతో కట్ చేస్తున్నారు. మరోవైపు పేరుకుపోయిన బురదను లోకో ట్రైన్‌లో బయటకు తరలిస్తున్నారు. చెల్లాచెదురుగా పడి ఉన్న శిథిలాలను బయటకు చేరవేస్తున్నారు. ముందుగా 12వ కిలోమీటర్ వద్ద పేరుకుపోయిన బురదను తొలగించి ముందుకు వెళ్తున్నారు. భారీ పంపు మోటర్లతో నీటిని తొలగిస్తున్నారు. యుద్ధప్రాతిపదికన బృందాలు ఏ పనులు 2వ పేజీలో

## ప్రమాదంపై పరిహాసమా!?

- కార్మికుల్ని కాపాడకుండా.. సీఎం, మంత్రులు టూర్లలో బిజీ
- మంత్రులు పొద్దుగాలొస్తున్నరు.. సాయంత్రం పోతున్నరు
- రెస్క్యూపై ఒక నిర్ణయం తీసుకోవడానికి ఆరు రోజులా?
- ఢిల్లీకి చక్కర్లుకొట్టే రేవంత్‌కు సమీక్షించే సమయం లేదా?
- ఎన్డీఆర్ఎఫ్ బృందాల కృషిని అభినందిస్తున్నం: హరీశ్‌రావు
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ బృందం › 2

## అడుగడుగునా ఆంక్షలు

**హరీశ్‌రావు బృందం పర్యటన సందర్భంగా దోమలపెంట వద్ద భారీగా పోలీసుల మోహరింపు**

- ఎస్ఎల్‌బీసీకి వెళ్తుండగా ఐదుచోట్ల ఆపిన పోలీసులు
- మంత్రి ఉత్తమ్‌ను కలువకుండా గేటువద్ద అడ్డగింత
- మాజీ మంత్రుల ఆగ్రహం.. బైఠాయించి నిరసన
- చివరికి సొరంగం వద్దకు 8 మందికే అనుమతి
- కెమెరాలు, ఫోన్లు లేకుండా వెళ్లాలంటూ ఆంక్షలు

› 2

## ఇంజినీరింగ్, వృత్తి విద్యా కోర్సుల్లో ఏపీ కోటా కట్

- ఇక మన సీట్లు మనకే..
- 85% లోకల్, 15% ఓపెన్ క్యాటగిరీ
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

› 10

## రాష్ట్రాల వాటాలో కోత?

› 7

- కేంద్ర పన్నుల్లో వాటా తగ్గించాలని కేంద్రం యోచన
- 41 శాతం నుంచి 40 శాతానికి కుదించే ప్రతిపాదన?
- ఆర్థిక సంఘం ఆమోదం లభిస్తే 2026 నుంచి అమలు
- కేంద్రానికి 35 వేల కోట్ల అదనపు ఆదాయానికి అవకాశం



## హెచ్‌సీయూలో కుప్పకూలిన నిర్మాణం

- దెబ్బతిన్న అడ్మినిస్ట్రేషన్ భవనం పోర్టికో › 8
- పలువురు కార్మికులకు గాయాలు



## ఎరువుల కోసం అరిగోస

పనులు వదిలి..పడిగాపులు కాస్తూ కొన్ని రోజులుగా యూరియా కోసం రైతులు నరక యాతన పడుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల ప్రణాళికా లోపంతో పాత రోజులు పునరావృతమై అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. రాళ్లు, కట్టెలు, ఇటుకలు, చెప్పులు, పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టి ఆకలిదప్పికలను వదిలి నిరీక్షించినా ఒక్క బస్తా దొరక్క కడుపు మండి రోడ్డెక్కుతున్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల గోదాముల వద్ద రైతులు బారులు తీరారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి పీఏసీఎస్ వద్ద ఇలా ఎగబడ్డారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానాలకు ఓటింగ్
- నల్లగొండ ఉపాధ్యాయ స్థానంలో అత్యధికంగా 93.55 శాతం పోలింగ్
- పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం
- మార్చి 3న ఓట్ల లెక్కింపు › 10

## దళిత అభ్యర్థిని బలిపెడ్తరా?

**ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్లాన్** › 6

- పొత్తులో కాంగ్రెస్‌కు దక్కేది రెండే సీట్లు
- క్రాస్ ఓటింగ్‌తో దక్కనున్న రెండో సీటు
- ప్రాణమిత్రుడి కోసం సీఎం రేవంత్ పట్టు
- త్యాగం చేసిన జీవన్‌రెడ్డికి మొండిచెయ్యే
- ఒకటి సీపీఐకి.. మరోసీటుకు మజ్లిస్ లాబీ
- ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేటాయించి నాలుగో అభ్యర్థిని నిలబెట్టే యోచన
- అదేసీటు దళిత నేతకిచ్చేందుకు కసరత్తు

## ప్రొఫెసర్ల లాబీయింగ్!



**పెద్ద మొత్తంలో నగదు జమ చేస్తున్నట్టు ప్రచారం**

- ఉద్యోగ విరమణ వయసు పెంపునకు యత్నం
- అగ్రి, వెటర్నరీ, ఉద్యాన వర్సిటీల్లో డిమాండ్
- సర్కార్‌పై ఒత్తిడి పెంచుతున్నట్టు సమాచారం
- నేడే ఉత్తర్వులు? కీలక ఉద్యోగుల రిటైర్మెంట్
- పాత తేదీతో జీవో తెచ్చేందుకు తాజా కసరత్తు
- సీఎం అపాయింట్‌మెంట్ కోరిన అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27(నమస్తే తెలంగాణ): వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంపునకు రంగం సిద్ధమైనట్టు తెలిసింది. ఇందుకోసం విరమణకు దగ్గరగా ఉన్న ప్రొఫెసర్లు ప్రభుత్వంలో భారీ ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్టు సమాచారం. దీంతో శుక్రవారం ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఈ అంశంపై ఆయా యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. శుక్రవారం వ్యవసాయ యూనివర్సిటీకి చెందిన పలువురు కీలక ఉద్యోగులు పదవీ విరమణ పొందనున్నారు. దీంతో ఈలోపే వయసు పెంపు 6వ పేజీలో



## సాంకేతిక ఆవిష్కరణలకు నైతికత తోడవ్వాలి

- టెక్నాలజీని బాధ్యతగా వాడుకోకపోతే భారీ విధ్వంసం
- ఒక్క కాలర్ ట్యూన్‌తో సైబర్ నేరాలను అరికట్టలేమని కేంద్రం గుర్తించాలి
- టెక్నాలజీతో పర్యావరణంపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలి
- సాంకేతిక నిరక్షరాస్యతను ఎలా అధిగమించాలో ఆలోచించాలి
- బెంగళూరులో జరిగిన టెక్, ఇన్నోవేషన్ సమ్మిట్‌లో కేటీఆర్ › 3

## చేతులెత్తేసిన బోర్డు.. చేవలేని సర్కారు

- కృష్ణాజలాల వాటా సాధనలో పూర్తిగా వైఫల్యం
- కోటాకు మించి తరలించిన ఏపీ.. మళ్లీ నీళ్ల కోసం పట్టు
- చర్చల పేరిట సాగదీసి.. ఐదు రోజుల్లో 7 టీఎంసీల తరలింపు
- 116 టీఎంసీల నుంచి 63 టీఎంసీలకు దిగొచ్చిన తెలంగాణ
- చివరికి 40 టీఎంసీలే వినియోగించుకునేందుకు అంగీకారం
- ప్రశ్నార్థకంగా మారనున్న నాగార్జునసాగర్ ఆయకట్టు పరిస్థితి



హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాలను ఇష్టారాజ్యంగా తరలించుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించడంలోనే కాదు, నీటి వాటాలను తేల్చడంలో కూడా నదీ యాజమాన్య బోర్డు పూర్తిగా చేతులెత్తేసింది. వారం రోజులుగా మీటింగ్‌ల పేరిట సాగదీసి ఇప్పుడు నీటి నిల్వలు పడిపోయాక పొదుపుగా వాడుకోవాలంటూ ఉచిత సలహాలు ఇస్తున్నది. ఇంతకాలం ఏపీ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే చోద్యం చూసిన తెలంగాణ సర్కారు ఇప్పుడేమో చిందులు వేస్తున్నది. నీటి వాటాను సాధించలేక, 40:20 నిష్పత్తిలో నీటి వినియోగానికి 6వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 64 | 80 | 148 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 102 | 168 |

Conditions Apply.

Issued in the interest of consumers

